ది తెహెల్కా
ప్రజా పక్షాన అక్షర పోరాటం ...
పవర్
తెలుగు దినపత్రిక
ఆదివారం 5 జూన్ 2022

# మన రక్షణ కు "పర్యావరణం" ను కాపాడు కొందాం..

## ఇటిక్యాల రామ రాజు యాదవ్...



కొల్లాపూర్, జూన్ 4 (పవర్ న్యూస్)మన రక్షణ కు మనమే పర్యా వరణం ను కాపాడు కొందాం అని కొల్లాపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళా శాల వైస్ ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామ రాజు అన్నారు.ప్రపంచ పర్యా వరణ దినోత్సవం ను శనివారం కొల్లాపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళా శాల లో విద్యార్థులు,అధ్యాపకులు ఘనం గా జరుపు కొన్నారు. ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపాల్ రామ రాజు యాదవ్ మాట్లాడుతూ పర్యా వరణం అంటే పంచ భూతాల తో కూడు కున్నదని అన్నారు.పర్యా వరణం ప్రాణులకు జీవాధారం అని పర్యా వరణం ను నేడు మనం కాపాడు కొంటె మును ముందు ప్రకృతే మనలను కాపాడుతుంది అని అన్నారు.నేడు మనం చేసే పర్యా వరణ పరి రక్షణనే ముందు తరాల భావి భారత పౌరులకు మనం ఇచ్చే గొప్ప బహుమానం అని ఆయన అన్నారు. కళా శాల ఆవరణ లో మొక్కలు నాటుతూ పచ్చ దనం ను పెంచుట లో కళా శాల ప్రిన్సిపాల్ కె.మల్లేశం తో విద్యార్థులు,అధ్యాపకులు కలిసి కట్టు గా కృషి చేయాలని రామ రాజు యాదవ్ అన్నారు. ఈ పిటి ఆర్ బి, సిసిఎఫ్ అను సంస్థానం తో నిర్వహించిన పెయింటింగ్ లో ప్రథమ బహుమతి సాధించిన కళా శాల విద్యార్థి కె.శివ శంకర్ ( బి ఎస్సీ,బి జెడ్ సి,ప్రథమ సంవత్సరం) ను, వీడియో మార్కెటింగ్ లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి మీసాల సాయి కృష్ణ (బి ఎస్సి,ఎం.పి.సి ద్వితీయ సంవత్సరం విద్యార్థి) ని వైస్ ప్రిన్సిపాల్ రామ రాజు యాదవ్,అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భం గా అధ్యాపకులు మాట్లాడుతూ కళా శాల ఆవరణ లో 3000 మొక్కలు నాటాలని వైస్ ప్రిన్సిపాల్ నిర్ణయించు కోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఎం.కురుమయ్య,ఈ సి ఓ క్లబ్ కో ఆర్డినేటర్ శ్రీమతి బాయి,అధ్యాపకులు,కళా శాల సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. యస్.పి.మల్లికార్జున సాగర్, "పవర్" దినపత్రిక రిపోర్టర్, కొల్లాపూర్ - 99082 27769.

Scanned by CamScanner
Scanned with OKEN Scanner

నమస్తే
నమస్తే
NAMASTHE NEWS

# డిజిటల్ బోర్డుపై విద్యార్థులకు అవగాహన!



నమస్తే న్యూస్/కొల్లాపూర్ మార్చి 26 :: కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు డిజిటల్ బోర్డు వినియోగంపై రిసోర్స్ పర్సన్ రఘువీర్ సింగ్ అవగాహన కల్పించారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల. రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో డిజిటల్ బోర్డుపట్ల విద్యార్థులందరికీ రిసోర్స్ పర్సన్ రఘువీర్ సింగ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు అధ్యాపకులు ఉదయ్ కుమార్, కృష్ణ మోహన్, వెంకటయ్య, రమేష్ కుమార్, కురుమయ్య, భాయి, పాల్గొన్నారు.

Scanned with OKEN Scanner